**మంచిమాట**

నీకున్నదంతా ఏదో ఒకరోజున ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ తీసుకెళ్ళలేవు. అంచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు. ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వేకానీ నీ వారసులు కాదు.

# నేటి సుదీక్ష

సమాజానికి సరైన దృక్పథం

SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9542637300



హనుమకొండ సంపుటి 01 సంచిక 29 శుక్రవారం ,జూన్ 12, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170


## హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి..

# కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

**ఢిల్లీ, జూన్11, :** దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు (గురువారం) ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు.'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి..దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల



కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. కులాల మధ్య గోడలు కూల్చేందుకే ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు.ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నాం..టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల
ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.

# ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు..

## వరుసగా 7వ దఫా హాజరవుతున్న మోదీ



**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రతిష్ఠాత్మక దేశాల సదస్సు'లో పాల్గొనేందుకు భారతదేశం సిద్ధమైంది. ఫ్రాన్స్‌లోని 'ఎవియాన్' నగరంలో జరగనున్న 52వ జీ7 సదస్సుకు భాగస్వామ్య దేశంగా భారత్ హాజరుకానుంది. భారతదేశం ఈ సదస్సులో పాల్గొనడం ఇది 13వ సారి కాగా, ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా ఏడోసారి ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రత్యేక మీడియా సమావేశంలో పీఎం మోదీ పర్యటన వివరాలను అధికారికంగా వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాలలో అధికారిక పర్యటనలు చేయనున్నారు.గ్లోబల్ సౌత్ గళంగా భారత్‌విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ ఈ పర్యటన గురించి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా శాంతి, భద్రత, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి సవాళ్లను పరిష్కరించడంలో భారత్ చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపునకు నిదర్శనమే ఈ నిరంతర భాగస్వామ్యమని చెప్పారు. జూన్ 15 నుంచి 17 వరకు జరిగే ఈ సదస్సులో, భారత్‌తో పాటు 'గ్లోబల్ సౌత్' (అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల) ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ప్రపంచ దేశాల నేతలతో ప్రధాని మోదీ చర్చించనున్నారు.

## గోదావరి పుష్కరాల కోసం

# ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం

### : మంత్రి పొన్నం ప్రభాకర్




**సిద్దిపేట జిల్లా, జూన్11, :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నా బా ద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రీయల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరి ంచ -ారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నా బాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. ప్రభాకర్ పేర్కొన్నారు.

## తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్

# ఆఫీస్‌లకు శాశ్వత భవనాలు

### : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 11:** రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గురువారం నాడు రెవెన్యూ, హౌసింగ్ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ప్రజలకు గౌరవప్రదమైన సేవలే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలను నిర్మించనున్నట్లు చెప్పారు. ఆధునిక సౌకర్యాలతో ఒకే నమూనాలో కార్యాలయాల నిర్మాణం ఉంటుందన్నారు. అద్దె, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాలకు శాశ్వత పరిష్కారం కల్పించనున్నట్లు చెప్పారు. నిర్మాణాల కోసం



స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో తుది డిజైన్లకు రూపకల్పన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలో నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని విమ ర్శించారు. కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలన బలోపేతం చేశామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం క్యూర్ పరిధిలో స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చే యాలని అధికారులను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

## పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు

# కార్యాలయాలు ఎందుకు?

### : హరీశ్ రావు

**హైదరాబాద్, జూన్11:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.
మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక



దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు.రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు.పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. రావు అసహనం వ్యక్తం చేశారు.

## నేటికి వ్యవసాయ శాఖపై సమీక్ష

# చేయని సీఎం రేవంత్

### : కవిత



**నల్గొండ, జూన్11:** తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వ కుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు.వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా
ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు.

## ఈ రాత్రికి ఇరాన్ ను స్వాధీనం చేసుకుంటాం

# : ట్రంప్ బిగ్ వార్నింగ్




**అమెరికా:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ కు బిగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ రాత్రికి ఇరాన్‌ను కోలుకోలేని దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ లోని చమురు గ్యాస్ ఇన్ ఫ్రా మార్కెట్లను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.ఇరాన్ కు చెందిన నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలను ఇప్పటికే కూల్చేశామని అన్నారు. త్వరలోనే ఇరాన్ వ్యూహాత్మక ఖర్గ్ ఐలాండ్ ను కూడా స్వాధీనం చేసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం అయిన ట్రూత్ సోషల్ లో పోస్టు చేశారు. వెనెజూలాలో చేసిన విధంగా ఇరాన్ పై అమెరికా ఆపరేషన్ చేపడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు.వెనిజులాలో చెప్పినట్లుగానే ఇరాన్ విషయంలోనూ చమురు నియంత్రణ చేపడతామని.. ఇది అమెరికాకు.. ఇరాన్ మార్కెట్ కు సరికొత్త మలుపు అవుతుందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరాన్ రక్షణ వ్యవస్థలు బలహీనపడ్డాయని సులభంగానే స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. ఇక ఈ రాత్రికి అమెరికా సైన్యం ఇరాన్ పై మరింతగా విరుచుకుపడుతుందని.. ఇరాన్ పై శక్తివంతమైన దాడులు చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.అయితే సాధారణ ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఇరాన్ లోని బ్రిడ్జ్ లు, విద్యుత్ ప్లాంట్లు తదితర పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేయాలని అనుకోవడం లేదని

## మోదీ కేబినెట్ లోకి జనసేన,

# పవన్ ఛాయిస్ ఆయనే..!?

**అమరావతి :** కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్ధం అవుతోంది. మూడో సారి అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ ఎన్డీఏ పక్షాలతో కీలక భేటీ నిర్వహించారు. కీలక దిశా నిర్దేశం చేసారు. ఈ నెలలోనే తన కేబినెట్ ప్రక్షాళన దిశగా కసరత్తు చేస్తున్నారు. మిత్రపక్ష పార్టీలకు ఈ సారి ప్రాధాన్యత దక్కనుంది. ఏపీ నుంచి ప్రస్తుతం ముగ్గురు కేంద్రంలో మం త్రులుగా ఉన్నారు. కాగా, ఏపీకి మరో మంత్రి పదవి దక్కనుంది. జనసేన కు అవకాశం దక్కుతుందని తెలుస్తోంది.కేంద్ర మంత్రివర్గంలోకి జనసేన చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్డీఏలో చేరిన తరువాత తొలి సారి జరుగుతున్న మంత్రివర్గ ప్రక్షాళనలో వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పవన్ భావిస్తున్నట్లు పార్టీ నేతల సమాచారం. జనసేన తొలి సారి రాజ్యసభలో అవకాశం దక్కించుకుంది. లింగమేనని రమేశ్ పార్టీ నుంచి తొలి రాజ్యసభ



సభ్యుడు అవుతున్నారు. ఇదే సమయంలో కేంద్ర కేబినెట్ లోనూ ప్రాతినిధ్యం తీసుకోవాలనే అంశం పైన తుది కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ నుంచి ఇద్దరు టీడీపీ.. ఒకరు బీజేపీ కేంద్ర మంత్రులు ఉన్నారు. ఈ సారి ప్రక్షాళనలో వీరి శాఖలు మారే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో ఏపీకి మరో మంత్రి పదవి ఇచ్చేందుకు ప్రధాని మోదీ సుముఖంగా ఉన్నారని సమాచారం. టీడీపీ, జనసేన పార్టీల్లో ఒకరికి అవకాశం కల్పించేలా చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది.
దీంతో, ఈ సారి జనసేనకు మంత్రి పదవి దక్కనుందే చర్చ సాగుతోంది. జనసేన నుంచి ఇద్దరు లోక్ సభ.. తాజాగా రాజ్యసభ నుంచి లింగమేనని ఉన్నారు. అయితే.. సామాజిక సమీకరణాల లెక్క న కూటమి నేతలు కేంద్రంలోనూ మంత్రులుగా తమ ఎంపీలకు అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుత సమీకరణాల్లో లింగమనేనికి అవకాశం లేనట్లే. కాగా.. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తొలి సారి ఎంపీ. గోదావరి జిల్లాల నుంచి ఇప్పటికే శ్రీనివాస వర్మ మంత్రిగా కొనసాగుతున్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శుక్రవారం,
జూన్ 12, 2026



## అప్పట్లో క్యూనెట్, ఇప్పుడు ఇగ్నైట్ - 18 రోజుల్లోనే లోపలేసిన హైదరాబాద్ పోలీసులు



**హైదరాబాద్ :** పేరు మార్చి ప్రజలను ఏమార్చేందుకు ప్రయత్నం చేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరిట దేశవ్యాప్తంగా వేల కోట్ల దోపిడీకి ప్లాన్? చేసిన అంతర్జాతీయ ముఠాను హైదరాబాద్ పోలీసులు గుట్టురట్టు చేశారు. గతంలో క్యూనెట్ పేరిట అనేక మందిని ముంచేసిన ఆ కేటుగాళ్లే, ఇప్పుడు ఇగ్నైట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు గుర్తించారు. సంస్థను ప్రారంభించిన 18 రోజుల్లోనే గ్యాంగ్?ను కటకటాల్లోకి నెట్టారు.కొత్తగా ప్లాన్? చేసినా : రంగులు మార్చే ఊసరవెల్లిలా పాతికేళ్లుగా పలు పేర్లతో క్యూనెట్ సరికొత్త అవతారాలు ఎత్తుతోంది. చిన్న చిన్న పనులు చేసి కూడబెట్టిన సొమ్మును స్వాహా చేసేందుకు సిద్ధమైంది. గోల్డ్‌క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్ వంటి అనేక పేర్లతో రూపాంతరం చెందుతూ వస్తున్న ఈ నెట్‌వర్క్? హైదరాబాద్ పోలీసుల కళ్లుగప్పేందుకు సరికొత్త ప్లాన్ వేసింది.

ఇగ్నైట్ పేరుతో చైన్ లింక్ దందా : ఈ సంవత్సరం మే 18వ తేదీన చండీగఢ్ కేంద్రంగా ఇండీకనెక్ట్ వెంచర్స్ అనే డమ్మీ సంస్థని రిజిస్టర్ చేసింది. దీని ద్వారా 'ఇగ్నైట్' అనే చైన్ లింక్ దందాను దేశవ్యాప్తంగా విస్తరించాలని పక్కాగా ప్లాన్? చేసింది. జనాలను ఆకర్షించేందుకు ఈ ముఠా ఎంచుకున్న మార్గాలు చాలా వినూత్నంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వాట్సాప్ గ్రూపులు, జూమ్ కాల్స్ మీటింగులు, ప్రముఖ షాపింగ్ మాల్స్ వేదికగా, మధ్యతరగతి, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలనే లక్ష్యంగా చేసుకున్నారని తెలిపింది.మరికొంత మందిని చేర్పిస్తే కమీషన్? : మార్కెట్లో కేవలం రూ.600 మాత్రమే విలువ చేసే ఓ సాధారణ ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్ చేతిలో పెట్టి, ఏకంగా సభ్యత్వ రుసుం పేరుతో ఏకంగా రూ.60 వేలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తొలుత చేరిన వారు మరికొంత మందిని చేర్పిస్తే, భారీగా కమీషన్లు వస్తాయని ఆశచూపినట్లు విచారణలో వెల్లడైంది. ఆ దందా హైదరాబాద్‌లో కాలుమోపుతున్న తరుణంలోనే కొందరు బాధితులు ఎస్?ఆర్?నగర్, కాచిగూడ, పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన సీసీఎస్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో వివరాలు సేకరించగా భారీ అంతర్జాతీయ కుట్రగా తేలింది. ఈ వివరాలతో రంగంలోకి దిగిన పోలీసులు దేశవ్యాప్త మెరుపు దాడులు నిర్వహించారు.కేరళ, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు చేసి నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న ఆరుగురు కీలక నిందితులను కటకటాల్లోకి పంపినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ ముఠా బాధితుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల సొమ్మును విదేశాలకు తరలిస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. షెల్ కంపెనీల ద్వారా ఏడు దశలుగా మారుస్తూ, హవాలా మార్గంలో క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి నేరుగా హాంగ్‌కాంగ్‌కు మళ్లించారు. ఈ అంతర్జాతీయ మనీలాండరింగ్ కోణాన్ని పూర్తిగా బయటపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు."రూ.5 వేల కోట్ల మేరకు మోసం చేసే ప్లాన్ వారి దగ్గర ఉంది. గతంలోనూ ఇదే ముఠా రూ.7500 కోట్ల వరకు మోసం చేశారు. లక్షల్లో బాధితులున్నారు. 2001 నుంచే వివిధ పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఇగ్నైట్ పేరుతో కొత్త సంస్థను ప్రారంభించారు. మీరు జాయిన్ అయ్యాక మరొకరిని చేర్చుకోవాలని కోరితే అప్రమత్తం కావాలి, చట్టరీత్య అలాంటివి నేరం" -

## రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల విస్తరణ ఆలస్యం - కారణమిదే



**హైదరాబాద్ :** తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ఈనెల 8 వ తేదీనే ప్రవేశించాయి. 2,3 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. అయితే అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. నైరుతి రుతుపవనాల్లో చురుకుదనం లేకపోవడం వల్ల విస్తరణ ఆలస్యం అవుతోంది. ఇప్పటికి దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల వరకు మాత్రమే రుతుపవనాలు విస్తరించాయి. రాగల 2 రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.భిన్న వాతావరణ పరిస్థితులు : నైరుతి వచ్చినా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో ఇంకా ఎండలు మండుతున్నాయి. వడగాల్పులు ప్రభావం కూడా అధికంగానే ఉంది. రుతుపవనాల విస్తరణలో జాప్యమే ఇందుకు కారణం. విస్తరణ పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. నైరుతి ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల క్రితం హైదరాబాద? పరిధిలో భారీ వర్షం పడింది.ఇవాళ నాగర్‌కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. అయితే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఇవాళ, రేపు వడగాల్పుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.వాతావరణ శాఖ అధికారి ఏమంటున్నారంటే : రుతుపవనాల విస్తరణలో ఆలస్యానికి ఎల్?నినో ప్రభావంతో పాటు మందకొడిగా సాగడం కారణమని వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్?రావు తెలిపారు. కేరళలో ప్రవేశించిన తొలిరోజుల్లో కొద్దిగా నెమ్మదించి, అనంతరం పుంజుకున్నాయని చెప్పారు. అయితే ఈ విస్తరణలో ఆలస్యం, వర్షపాతంపై ప్రభావం చూపే అవకాశం లేదని చెప్పారు. ఈ సంవత్సరం ఎల్?నినో ప్రభావం కచ్చితంగా ఉంటుందని, ఫలితంగా 90 శాతమే వర్షపాతం నమోదవుతుందని అంచనాలు ఉన్నాయని చెప్పారు.రానున్న రెండు మూడు రోజుల్లో తెలంగాణ అంతటా రుతుపవనాలు వ్యాపిస్తాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, దక్షిణ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర ప్రాంతంలోని అనేక జిల్లాలో హీట్?వేవ్? పరిస్థితులున్నాయని చెప్పారు. రానున్న రెండు మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో హీట్?వేవ్? పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. అదే దక్షిణ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.అప్పుడే రైతులు సిద్ధం కావాలి : రుతుపవనాలు తెలంగాణ అంతటా విస్తరించాక.. అల్పపీడన ద్రోణి తోడైతే మరింత విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ ముందస్తు వర్షాలను చూసి రైతులు పంటలకు సిద్ధం కావడం మంచిది కాదని సూచించారు. రుతుపవనాలు పూర్తిగా విస్తరించాక కురిసిన వర్షాల ఆధారంగానే రైతులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





మెదక్,జూన్,11,
గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు..

## సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్,జూన్,11,
గురువారం శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ నేడు క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువులు తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అం దిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య రైతులు పాల్గొన్నారు..

## అభివృద్ధిలో దూసుకుపోతున్న మెదక్

**- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**
**- ప్రజల అవసరాలే అభివృద్ధికి కొలమానం**
**- మెదక్ ఎమ్మెల్యే రోహిత్**



మెదక్,జూన్,11
మెదక్ పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా, మరోవైపు 20, 21 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా కొత్త బోర్లను ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు.గురువారం 18వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబంతో ఆనందాన్ని పంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.20, 21వ వార్డుల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి కొత్త బోర్ల తవ్వకాలకు చర్యలు చేపట్టారు. ప్రారంభించిన బోర్ల ద్వారా వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం, బోర్ల ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపుతున్న ప్రజాప్రతినిధిగా రోహిత్ రావు పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు.అభివృద్ధి పథంలో మెదక్‌పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సంక్షేమం–అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్,కౌన్సిలర్లు రాజమణి, మన్సూర, శశాంక్, తాహేర్, గౌస్ ఖురేషి, మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ నాయకులు భూపతి రాజ్ బొజ్జ పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో గ్యాస్ సిలిండర్ డెలివరీ లేక పోవడంపై కాలనీవాసుల ఆవేదన

**హనుమకొండ, జూన్ 11 (సుదీక్ష న్యూస్):** గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, కాలనీవాసులకు ఇప్పటికీ ఇంటింటికి గ్యాస్ సిలిండర్ డెలివరీ సౌకర్యం అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.హెచ్‌పీ, భారత్ గ్యాస్ సంస్థలకు చెందిన వినియోగదారులు ఆన్‌లైన్‌లో సిలిండర్లు బుక్ చేసుకున్నప్పటికీ, సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు కాలనీకి సిలిండర్లను ఇంటివద్దకు డెలివరీ చేయడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి తమ ఇబ్బందులను వివరించినప్పటికీ, అధికారులు స్పందించడం లేదని కాలనీవాసులు ఆరోపించారు.దీంతో వృద్ధులు, మహిళలు మరియు ఇతర వినియోగదారులు సిలిండర్ల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు వాపోయారు. ఇందిరమ్మ కాలనీకి సిలిండర్ డెలివరీ చేయకపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులు వెల్లడించి, వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సివిల్ సప్లై శాఖ అధికారులు, సంబంధిత గ్యాస్ కంపెనీలు స్పందించి ఇందిరమ్మ కాలనీవాసులకు ఇంటింటికి గ్యాస్ సిలిండర్ డెలివరీ




సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎన్. శ్రీనాథ్, బోడ రాము, సాంబరాజు కిరణ్‌తో పాటు కాలనీవాసులు కోరారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# ఉద్యోగ నియామకాలపై రాజీనామాకు సిద్ధం
## ముఖ్యమంత్రి సిద్ధమా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సవాల్




**హైదరాబాద్ :** రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్‌పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాల పై ముఖ్యమంత్రికి సవాలు విసరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజు తో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు.
గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫి కేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపి ంచారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజు వు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీ నామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీ నామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు.ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలా ంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపి ంచారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపిం చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆంాఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కం ట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క కొత్త నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపి ంచారు.
మూసీ ప్రక్షాళన చేపట్టిందని కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రజలు నివశిస్తున్న ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ తదితర అభివృద్ధి చేపట్టాలని, జనాలు లేని చోట పనులు చేయడం సరైనది కాదని సూచించారు.

# టీజీ ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్
## సప్లిమెంటరీ రిజల్ట్స్ విడుదల



**హైదరాబాద్ :** తెలంగాన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు గత నెల 13 నుంచి 21 వరకు జరిగాయి. సుమారు 3.80 లక్షల మంది విద్యార్థలు పరీక్షలు రాయగా ఇంటర్ జనరల్, ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన ఫలితాలను గురువారం ఇంటర్మీడియట్ బోర్డు ఆన్‌లైన్ ద్వారా రిలీజ్ చేసింది. ఫిలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ : లో చూసుకోవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు.

# మీర్జంపేటలో బడిబాట ర్యాలీ



**కాల్వశ్రీరాంపూర్,జూన్11 :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేటలో సర్పంచ్ పోశాల శైలజ సదానందం ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెల్లి వారితో మాట్లాడారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల ప్రవీణ్ కుమార్, హెచ్ఎం లు మాధవి, శ్రీనివాస్, వార్డ్ సభ్యులు పుల్లూరి అన్విత-సాగర్, బొంగోని సరిత- శశికుమార్, ఉల్లి రాజమణి-రమేష్, గోర్రె సుమలత-ఉదయ్, గోపు హేమలత-కోమురయ్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లితో సహా ముగ్గురు పిల్లలు అదృశ్యం
## కామారెడ్డి జిల్లాలో కలకలం



**కామారెడ్డి :** ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యం కావడం కామారెడ్డి జిల్లాలో) కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే ..యాదరం భాను ప్రకాష్ దంపతులు కామారెడ్డి పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా, కుటుంబ సభ్యులు అందరు కలిసి కామారెడ్డిలో షాపింగ్ చేశారు.షాపింగ్ అనంతరం తన భార్య లయ(31) పిల్లలు శివ(13), బిందు(16), దివిజ(08) తిరిగి ఇంటికి రాలేదని భాను ప్రకాష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.
కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, కుటుంబ కలహాలతోనే నలుగురు ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ముగ్గురు మంత్రులుంటే ఒక్కరు కూడా స్పందిస్తలేరు
## ఖమ్మం ఘటనపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ఖమ్మం:**ఖమ్మంలో ఒక 12 ఏళ్ల బాలికపై తండ్రి వయసున్న వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడడం అత్యంత దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఈ విషయమై ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆ బాలిక పురుషులైన డాక్టర్లను కూడా దగ్గరికి రానివ్వడం లేదని వైద్యులు చెప్తున్నారంటే, ఆ బాలిక ఎంత భయపడిందో అర్థం చేసుకోవచ్చన్నారు.మగవాళ్లెవరైనా హెచ్‌వోడీస్ కానీ, ఆర్ ఎంవోలు కానీ ,డాక్టర్లు కానీ వస్తే బాలిక భయభ్రాంతులకు లోనవుతుంది. అంటే అంత ఘోరంగా ఆ చిన్న అమ్మాయిని చిత్రహింసలు పెట్టారని అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై ఎందుకు స్పందిస్తలేదని అడిగారు. ఈ రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళలకు రక్షణ కరువైపోయిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే ఆడపిల్లలను ఈ ప్రభుత్వం పట్టించుకున్నట్టు అనిపిస్తలేదన్నారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ఒక్కరు కూడా స్పందించడం లేదు. ఆ పక్కనే ఉన్న వరంగల్‌లో ఉన్న ఇద్ద రు మహిళా మంత్రులు కూడా స్పందిచలేరని మండపడ్డారు, ఒక బాలికకు ఇలా జరిగితే.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మహిళా మంత్రులు ఒక్కరు కూడా ఎందుకు స్పందించడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్మీడియట్ పాసైన మావోయిస్టు
## మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు దేవ్ జీ



**కోరుట్ల, జూన్ 11:** మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం తెలుగు పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. విప్లవ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి అడుగుపెట్టిన తిరుపతి 1983-85 విద్యా సంవత్సరంలో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో ఆయన విప్లవ భావజాలానికి ఆకర్షితులై రాడికల్ స్టూడెంట్ యూనియన్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. అదే కాలంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం తెలుగు పేపర్ ను ఆయన బాయికట్ చేశారు.మిగతా అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ తెలుగు సెకండియర్ పరీక్ష మాత్రం మిగిలిపోయింది. ఇటీవల మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జన జీవనంలోకి అడుగిడిన దేవ్ జీ, అసంపూర్తిగా మిగిలిపోయిన తన విద్యను పూర్తి చేయాలనే సంకల్పంతో ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొందారు. మే 13న మాస్ట్రో జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష రాశారు. గురువారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో ఆయన రాసిన తెలుగు పేపర్ లో 72 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 614 మార్కులతో ఇంటర్మీడియట్ లో ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యారు. 45 ఏళ్ల తర్వాత పరీక్షలు రాసిన దేవ్ జీ ఇటీవల లా సెట్ లోనూ సత్తా చాటారు. ప్రతిభకు వయసు అడ్డు కాదని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దేవ్ జీ నిరూపించారు.

### మెదక్ ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
## కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్, జూన్ 11 :** చారిత్రక ప్రాధాన్యం కలిగిన మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం మెదక్ ఖిల్లాను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మెదక్ జిల్లాకు చారిత్రక వారసత్వంగా నిలిచిన మెదక్ ఖిల్లాలో పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఖిల్లా పరిసర ప్రాంతాల అభివృద్ధి, రహదారుల మెరుగుదల, పార్కింగ్ సదుపాయాలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, విశ్రాంతి కేంద్రాలు, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.
అదేవిధంగా ఖిల్లా చరిత్రను సందర్శకులకు తెలియజేసే విధంగా సమాచార బోర్డులు, దిశానిర్దేశక సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులను ఆకర్షించే సాంస్కృతిక, వారసత్వ కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ ఖిల్లా అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు జిల్లాలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల సహకారంతో మెదక్ ఖిల్లాను తెలంగాణలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నవీన్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు సంబంధిత పట్టణ కౌన్సిలర్లు, సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ సందర్శించారు .

# బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే
## తొలగించాలని ఆదివాసి సంఘాల ధర్నా



**జైనూర్:** కొమురం భీం జిల్లా జైనురు మండల కేంద్రంలోని ఎస్బీఐ ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదివాసి సంఘాల సార్ మేడిలు గురువారం బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్లవాయి సార్ మేడి గీడమ్ గణపత్ మాట్లాడుతూ గత ఆరునెలలుగా గిరిజన రైతులకు క్రాప్ లోన్ల విషయంలో స్థానిక బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు.
వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ క్రాప్ లోన్లను అడ్డుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సార్ మేడిలు ఆత్రం అనంతరావు, ఆదివాసి సంఘాల నాయ కులు మేశ్రం సేకు, కొడప ఆనందరావు, మడవి నాగరావ్, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ మృతి
## మరో ఇద్దరికి గాయాలు



**దామెర :** దామెర మండలం ఓగులాపూర్ వద్ద టిప్పర్, వాటర్ ట్యాంకర్ ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గూడెపాడ్ నుంచి వరంగల్ వైపు రాంగ్ రూటులో రోడ్డు పక్కన ఉన్న చెట్లకు నీరు పోస్తూ వస్తున్న వాటర్ ట్యాంకర్ , వరంగల్ నుంచి గుడేపాడు వైపు వెళ్తున్న టిప్పర్ వాహనాన్ని ఢీ కొంది.
ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్ (45) అక్కడికక్కడే మృతిచెందగా రంగారెడ్డి జిల్లా నవాబుపేటకు చెందిన మాదారం గోపాల్(32), జార్ఖండ్ రాష్ట్రం పోచమ్మ గ్రామానికి చెందిన కార్తీక్ (25)కు తీవ్ర గాయాలయ్యాయి. తెలియాల్సి ఉంది. ఘటన స్థలాన్ని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, దామెర ఎస్సై కొంక అశోక్ సందర్శించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కి మాజీ
## ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ పరామర్శ



**సిరిసిల్ల టౌన్, జూన్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావును మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ పరామర్శించారు. ఇటీవల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తనయుడు ఆశ్విన్ రావు మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ మేరకు గురువారం ఆయన సిరిసిల్ల లో చిక్కాల రామారావు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లు గారి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



# ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్



న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యా÷-టకెస్ర్‌గా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ఫ్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ- రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది. రీసెంట్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ప్రియా ఎ÷-లాప్స్ పట్టించుకోకుండా టాలీవుడ్ ఆఫర్స్ ఇస్తోంది.. మరీ మేడమ్ వాటిని సద్వినియోగం చేసుకుంటుందో లేదో.

# బాలయ్య కొత్త చిత్రం..ఎన్బీకె 111 టీజర్




గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. టాలీవుడ్ మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ బాలయ్య. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మాస్ సినిమా అంటే ఎలా ఉంటుందో.. ముద్దుల మావయ్యతో మాస్ హిట్ అందుకున్న బాలయ్య, లారీ డ్రైవర్ తో మాస్ కి పూనకాలు తెప్పించి సమరసింహారెడ్డితో ట్రెండ్ సెట్టర్ మారి గాడ్ ఆఫ్ మాస్ గా మారారు. అప్పటి నుంచి బాలయ్యలోని మాస్ హీరో ఆడియెన్స్‌ను అలరిస్తునే ఉన్నాడు. దర్శకులు బాలయ్య కోసం రాసుకున్న మాస్ కథలు ఎన్నెన్నో. అయితే కొందరు హీరోలకు మాస్ అంటే ఒక లిమిట్ ఉంటుంది. మాస్ సినిమాలు ఇక చాలు బాబు అనేలా ఉంటుంది. కానీ బాలయ్య విషయంలో అలా కాదు. ఇంతకంటే మాస్ ఏం చూపిస్తారులే అనుకునేలోపే.. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. మరి ఇంతకంటే మాస్ ఇంకేం ఉంటుంది అనుకుంటే.. వీరసింహారెడ్డిలో బాలయ్య చేసిన మాస్ తాండవానికి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక డాకు మహారాజ్ అయితే నెక్ట్స్ లెవల్ ఆఫ్ మాస్ మూవీ అని చెప్పడంలో ఎలాంటి డౌట్స్ అక్కర్లేదు. డేకేడ్ బెస్ట్ ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే ఇప్పటికి దాకు మహారాజ్ అనే చెప్పాలి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపిచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్-జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

# మరో లవ్ స్టోరీ దివానా




హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

---

# సింగీతం.. దర్శక భీష్మాచార్యులు

## సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్థుల గందరగోళాన్ని.. తమ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నాల్ని ఇందులో వినోదాత్మకంగా ఆవిష్కరించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.

# దురంధర్ బాగా నచ్చింది : పవన్ కళ్యాణ్



ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది.

# కళ్ళు చెదిరే గెటప్ లో ఐశ్వర్య లేటెస్ట్ లుక్!



స్వర్గీయ నటులు రాజేష్ కూతురుగా సినీ ఇండస్ట్రీ లోకి చైల్డ్ ఆర్టిస్ట్ గా అడుగుపెట్టింది ఐశ్వర్య రాజేష్. ముద్దు ముద్దు మాటలతో రాజేంద్రప్రసాద్ రాంబంటు సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. తమిళంలో ఎక్కువగా సినిమాలు చేస్తూ హీరోయిన్గా స్థిరపడింది. ఇక తెలుగులో మళ్ళీ అదే రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమా ద్వారా నటిగా తెలుగు తెరకు పరిచయమైన ఈమె..ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్ , టక్ జగదీష్ అంటూ పలు చిత్రాలు చేసి తెలుగు ప్రేక్షకులను పలకరించింది.గత ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ సరసన భాగ్యం పాత్రలో సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమా చేసి అదరగొట్టేసింది. ఈ పాత్రకు ఐశ్వర్య తప్ప మరొకరు న్యాయం చేయలేరు అనే రేంజ్ లో నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది ఐశ్వర్య. ఈ సినిమాతో ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న ఈమె ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ ఆ సమయంలో అనుకున్నంత స్థాయిలో అవకాశాలు లభించలేదు. దాంతో షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళ్తూ సందడి చేసిన ఐశ్వర్య రాజేష్.. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిందిఇకపోతే ప్రస్తుతం ఈమె పలు భాషా చిత్రాలలో నటిస్తూ బిజీగా ఉన్నప్పటికీ.. మరొకవైపు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. వాస్తవానికి ఐశ్వర్య రాజేష్ నటిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్ ను కూడా కలిగి ఉంది. ట్రెడిషనల్ డ్రెస్ ల నుండి వెస్ట్రన్ స్టైల్ వరకు అన్నింటిలో కూడా తనదైన శైలిని ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఐశ్వర్య ఒకవైపు సాంప్రదాయంగా పట్టు చీరలు, అందమైన లెహంగాలు, మోడ్రన్ డిజైనర్ శారీలలో ఆకర్షణీయంగా కనిపిస్తూ.. ట్రెడిషనల్ వేర్ లో కూడా పర్ఫెక్ట్ నిరూపించుకుంటోంది. సాంప్రదాయంగానే కాదు బోర్డ్ రూమ్ మీటింగ్స్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్ల కోసం తరచుగా మెరూన్ లేదా ఇతర డార్క్ కలర్ వెస్ట్ కోట్ అండ్ ట్రౌజర్ సెట్లను ధరిస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ఈమె తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# దర్శకుడి ఆరోపణలపై స్పందించిన నటి వరలక్ష్మీ

## అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులో ఉన్నానన్న వరలక్ష్మీ



తనపై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలను నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తిప్పికొట్టారు. ఆయన దర్శకత్వంలో ఆమె నటించిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదని, డబ్బులు తీసుకొని కూడా ఇంటర్వ్యూలు ఇవ్వకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని దర్శకుడు ఇటీవల ఆరోపించారు.
ఈ వివాదంపై వరలక్ష్మి స్పందిస్తూ... చిత్ర బృందానికి అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులోనే ఉన్నానని, సినిమాకు సంబంధించిన వేడుకల్లో పాల్గొన్నానని స్పష్టం చేశారు. వేదికపై దర్శకుడు ఏం మాట్లాడారో తనకు పూర్తిగా తెలియదన్నారు. కొన్ని విషయాల్లో తనకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయని, అందుకే చిత్రబృందం చేస్తున్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించి వివాదాన్ని పెద్దది చేయడం ఇష్టం లేదని తెలిపారు. తాను అందరిలా ఆరోపణలు చేయలేనని పేర్కొన్నారు. తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళతానని ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన నోట్ ద్వారా స్పష్టం చేస్తూ ఈ వివాదానికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.

"NETI SUDIKSHA" vide PRGI Registration No. "TGTEL/26/A3170" Printed by Published by SAMPETA SUDHAKAR on behalf of SAMPETA SUDHAKAR, printed at RATNA GRAPHICS , 2-3-703/7, TIRUMALA NAGAR COLONY, AMBERPET, POLICE LINE, HYDERABAD, TELANGANA - 500013 and published at H.NO:24-1-400/B/245, Darga Road, Mainroad, Kazipet, Khazipet, PO: Kazipet Editor SAMPETA SUDHAKAR, Gmail: sudikshanews@gmail.comCell : 9542637300, 7288033333